జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 10 ఆగస్టు 2025 పేజీలు : 10



2

## సీఎం రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

## నేడు తెరుచుకోనున్న
# నాగార్జునసాగర్ ప్రాజెక్టు రేడియల్ క్రస్ట్ గేట్లు

**ప్రాజెక్టు గేట్ల ద్వారా కృష్ణమ్మను దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు వెల్లడి**

నాగార్జునసాగర్ ఆగస్టు 9 (ప్రజాజ్యోతి)

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువనున్న శ్రీశైలం నుంచి స్వల్పంగా నీరు వచ్చి చేరుతుండడంతో ఆదివారం ఉదయం ఐదు గంటలకు ప్రాజెక్టు ప్రధాన రేడియల్ క్రస్ట్ గేట్లు తెరిసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్ట్ ఏఈ కృష్ణయ్య తెలిపారు,శనివారం సాయంత్రానికి ప్రాజెక్ట్ నీటిమట్టం, 589.80 అడుగులుగా ఉంది, ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం,590 అడుగులు,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 311.4474 టీఎంసీలు నీటి నిల్వ ఉంది,ప్రస్తుతం ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 44809 క్యూసెక్కుల నీరు వస్తుంది,ఔట్‌ఫ్లో 44809 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది.





6

## బీహార్‌లో ఓట్ల తొలగింపు

**రాహుల్ పోరాటానికి ప్రజాస్వామ్యవాదులు మద్దతివ్వాలి - డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్**

## మాస్ స్టెప్పులతో అదరగొట్టిన...ఎమ్మెల్యే బి ఎల్ ఆర్....!

7

## కస్తూర్బా పాఠశాలలో ఘనంగా రాఖీ పౌర్ణమి

7

# బూత్ స్థాయి నుంచే యువజన కాంగ్రెస్‌ను పటిష్టం చేయాలి

బూత్ స్థాయి నుంచే యువజన కాంగ్రెస్ ను పటిష్టం చేయాలని మాజీ జెడ్పీటీసీ, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలోయువజన కాంగ్రెస్ నల్లగొండ నియోజక వర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్ అధ్యక్షతన జరిగిన యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**గుమ్మల మోహన్ రెడ్డి ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం**



2

రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి రాఖీ కట్టిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా మంత్రికి తిలక ధారణ చేసి, ఆప్యాయంగా రాఖీ కట్టి, ఆయురారోగ్యాలు, సర్వాంగ సౌఖ్యం కలగాలని ఆకాంక్షించారు.



2

# మంత్రి కోమటిరెడ్డి కి రాఖీ కట్టిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి





**నల్గొండ ఆగస్టు 09(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా మంత్రి కి తిలక ధారణ చేసి, ఆప్యాయంగా రాఖీ కట్టి, ఆయురారోగ్యాలు, సర్వాంగ సౌఖ్యం కలగాలని ఆకాంక్షించారు. సహోదరుడు సహోదరి బంధానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగలో భాగంగా మంత్రి కి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాఖీ పండుగ అనేది మనసును కలిపే, కుటుంబ బంధాలను బలపరిచే అందమైన ఆచారం అని, అక్కా చెల్లెళ్ల ఆశీస్సులు ఎల్లప్పుడూ తనతో ఉంటాయని తెలిపారు. దేశంలో సౌహార్దం, శాంతి నెలకొని అందరూ సుఖసంతోషాలతో జీవించాలనే సంకల్పాన్ని ఈ సందర్భంగా వ్యక్తం చేశారు.

# బూత్ స్థాయి నుంచే యువజన కాంగ్రెస్‌ను పటిష్టం చేయాలి

## గుమ్మల మోహన్ రెడ్డి

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**నల్లగొండ ఆగస్టు 09 ( ప్రజాజ్యోతి ప్రతినిధి):**

బూత్ స్థాయి నుంచే యువజన కాంగ్రెస్ ను పటిష్టం చేయాలని మాజీ జెడ్పిటిసి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలోయువజన కాంగ్రెస్ నల్లగొండ నియోజక వర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్ అధ్యక్షతన జరిగిన యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలంతా కాంగ్రెస్ పార్టీకి సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ లో క్రమ శిక్షణగా పనిచేస్తే వారికి మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. అదేవిధంగా పార్టీ పరంగా పదవులు వరిస్తాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులుగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ పునాది లాంటిదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చిన విజయవంతం చేయడంలో యువజన కాంగ్రెస్ క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జహంగీర్ బాబా, యువజన పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, నల్లగొండ మండల అధ్యక్షుడు కె.వి.ఆర్ సతీష్, కంచర్ల ఆనంద్ రెడ్డి, కొప్పు నవీన్ ,పాదం అనిల్,సిద్ధార్థ, రంజిత్ , అజారుద్దీన్, సురేష్, జానకిరామ్, ముజ్జు, సయ్యద్ జానీ, మహమ్మద్ బిలాల్, దాసరి విజయ్, పరశు రాం, అజ్జు, వసీం, వినయ్, హలీం ఖాన్ పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు, యాదాద్రి జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ

**భువనగిరి,ఆగస్ట్ 9(ప్రజాజ్యోతి)**

రాఖీ పండుగ సందర్భంగా,తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి,రాఖీ కట్టి తన సోదరి భావాన్ని చాటిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కో,ఆర్డినేటర్ యాదాద్రి భువనగిరి జిల్లా,అధ్యక్షురాలు నీలం



పద్మ,రాఖీ పండుగ అన్నదమ్ముల,అక్కాచెల్లెళ్ల మధ్య,ఉన్న పవిత్రమైన అనుబంధానికి అద్దం పడుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఈ నా సోదరి, మణులు నా మణికట్టుకు రాఖీ కట్టి,తన ప్రేమను మరియు రక్షణను కోరుకున్నారని అన్నారు. అందుకు ప్రతిగా నా కర్తవ్యం గా తన సోదరిమణులకు అండగా ఉంటూ,జీవితాంతం వారిని రక్షిస్తానని వాగ్దానం చేస్తున్నానని తెలిపారు.ఈ పండుగ కేవలం ఒక తాడు కట్టడం మాత్రమే కాదని,మా మధ్య ఉన్న బంధానికి ఒక దృఢమైన చిహ్నమని అన్నారు.ఎల్లప్పుడు నా సోదరి మనులకు,ఒక అన్నగ వారి కష్ట సుఖాల్లో తోడుంటానని ప్రతిజ్ఞ చేసారు.అలాగే రాష్ట్రం లో ఉన్న మహిళలందరి రక్షణ బాధ్యత తనపై ఉందని గుర్తు చేశారు.మంత్రి కోమటిరెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు రాఖీ కట్టిన మహిళా కాంగ్రెస్ నేతలు,ఈ సందర్భంగా మంత్రి మరియు ఎమ్మెల్యే లు మాట్లాడుతూ రాఖీ పండుగ అనేది అన్నా చెల్లెల మధ్య పవిత్రమైన బంధం అని అన్నగా మిమ్మల్ని రక్షిస్తూ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని ఎల్లప్పుడు సోదరి మనులకు అండగా ఉంటామని అన్నారు. ఈ రాఖీ పండుగ వేడుకల్లో మహిళా కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 09, (ప్రజాజ్యోతి) :**

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి పుట్టినరోజు వేడుకలు శనివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు .పండ్లు కేకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ నిరుపేదల కోసం కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి కరెంటు బిక్షపతి నాయక్, కార్యదర్శి ఏపూరి సతీష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కరెంటు శ్రీనివాస్ నాయక్, నాయకులు మాజీ సర్పంచులు దోనూరు జైపాల్ రెడ్డి, కొండ్రెడ్డి నరసింహ, నాయకులు ఉప్పల లింగస్వామి, రత్తుపల్లి యాదయ్య, జక్కిడి చంద్రారెడ్డి ఉప్పల నాగరాజు, ఉప్పర బోయిన యాదయ్య, మహేశ్వరం విగ్నేశ్వర్, బత్తుల యాదగిరి, చిలువేరు అంజయ్య,




సుర్వి ముత్యాలు, పెద్దగోని విష్ణు, దిలీప్, యాదయ్య, ఉప్పల వెంకటేశం, సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా హైదరాబాదులో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డిలకు మాజీ ఎంపీపీ వాంకుడోత్ బుజ్జి నాయక్ రాఖీలు కట్టారు. కాంగ్రెస్ మునుగోడు మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్ హైదరాబాదులో నివాసంలో కలిసి కోమటిరెడ్డి లక్ష్మి రాజ గోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్సాహంగా రాఖీ వేడుకలు



**నిడమానూరు, ఆగస్టు 09(ప్రజాజ్యోతి):**

అన్నా చెల్లెల అనుబంధానికి,అనురాగానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలను నాగార్జునసాగర్ నియోజకవర్గం వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు తమ సోదరులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో కూడా రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వ హించారు.

## రైతు బీమా కై దరఖాస్తు చేసుకోవాలి

**వలిగొండ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి)**

రైతు బీమాకై మండల పరిధిలోని ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి అంజనీ దేవి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.



05.06.2025 నాటికి కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు 2025 పాలసీ సంవత్సరానికి రైతు బీమా కోసం 13.08.2025 వరకు మండల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని,14.08. 1966 నుండి14.08.2007 మధ్య జన్మించిన రైతులు రైతు భీమా కింద నమోదుకు అర్హులని, పుట్టిన తేదీ ఆధార్ ప్రకారం మాత్రమే పరిగణించబడుతుందన్నారు. రైతులు రైతు ఎన్రోల్మెంట్ ఫారం, పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలు, రైతు మరియు అతని/ఆమె నామిని ఆధార్ కార్డుల జిరాక్స్ కాపీలు,తీసుకొని అధికారులకు స్వయంగా సంప్రదించి ఇవ్వవలెని, ఆమె అన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

**మిర్యాలగూడ, ఆగస్టు 09,(ప్రజాజ్యోతి):**

యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ నుండి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశాన్ని అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. నాటి నెహ్రూ, ఇందిరమ్మ ఆ తర్వాత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో నూతన సాంకేతికత,యువతకు ఉపాధి కల్పనలు విరివిగా జరిగాయి అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజాపాలనలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని, స్థానిక సమరంలో ముందుండి పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రూపావత్ హరి, నాగు నాయక్, ఫర్వేజ్, అనీఫ్, వినయ్ సురేష్, అమర్, వంశీ, భాస్కర్,సందీప్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కుంభం కు రాఖీ కట్టిన మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి

**వలిగొండ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి)**

మాజీ జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి శనివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసానికి వెల్లి రాఖీ పండుగ ను పురస్కరించుకొని ఆయనకు రాఖీ కట్టారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్నదమ్ములు అక్కాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగని రాఖీ పండుగను ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని నియోజ కవర్గ అక్కాచెల్లెళ్లకు రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి పాల్గొన్నారు.



# సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మీ జన్మదిన వేడుకలు



**నాంపల్లి, ఆగస్టు ,09(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి రెడ్డి లక్ష్మీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేతల కొండలు యాదవ్, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య,సీనియర్ పాత్రికేయులు గాలెంక గురుపాదం, టౌన్ అధ్యక్షులు వెంకటయ్య, మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, విరమల్ల సందీప్ గౌడ్, పల్లె రామలింగం, మాజీ సర్పంచ్ కోట నరసింహ, దోటి పరమేష్, బిరుదోజు సుదర్శన చారి, కోరే కిషన్, మహిళా నాయకురాలు బిర్దోజు ఉషా రాణి, యూత్ కాంగ్రెస్ నాయకులు దొటి పరమేష్, సంఘం గణేష్, గాదేపాక నాగరాజు ,ఛత్రపతి, కామిశెట్టి నాగరాజు, కోరే శివ, పాల్గొన్నారు.

# అనురాగం, ఆప్యాయతలకు ప్రతీక రక్షాబంధన్

**నాంపల్లి, ఆగస్టు,09(ప్రజా జ్యోతి):**



నీవే నాకు రక్ష, ఎల్లలు ఎరుగని వాత్సల్యం, అనురాగం, ఆప్యాయతను ఆకాంక్షిస్తూ మీరు చల్లగా ఉండాలని కోరుకుంటూ శ్రావణి పౌర్ణమి సందర్భంగా శనివారం నాంపల్లి పట్టణ కేంద్రంలో గాదేపాక లాస్య అనే చిన్నారి తన సోదరుడు ప్రణవ్ కి నివాళిలతో హారతి ఇచ్చి మణికట్టుపై రాఖీ కట్టింది. ఈ సందర్భంగా సీట్స్ పెట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. శ్రావణి పౌర్ణమి రోజున రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. ఈ రక్షాబంధన్ అనురాగాలు మొగ్గలు తొడిగి,తన సోదరుడు ఆప్యాయత, కుసుమాలు వికసించి వాత్సల్యత పరిమళాలు వెదజల్లేదే రక్షాబంధన్. అన్నా, చెల్లెళ్ళ, అక్క తమ్ముళ్ల అనురాగానికి ప్రతీక రాఖీ ప్రత్యేకత. సమాజంలో రక్త సంబంధం ఉన్నా లేకున్నా కులమతలకతితంగా జరుపుకునే పండుగ రక్షాబంధన్.

## రాఖి పండుగ సందర్భంగా పీసీసీ,డెలిగేట్ తంగళ్ల పల్లి రవికుమార్ కి రాఖీ కట్టిన మాజీ కౌన్సిలర్ నజీమా సలావుద్దీన్

భువనగిరి,ఆగస్ట్ 9(ప్రజాజ్యోతి)రాఖీ పండుగ అన్నదమ్ముల,అక్కాచెల్లెళ్ల మధ్య,ఉన్న పవిత్రమైన అనుబంధానికి రాఖి పండుగ అద్దం పడుతుందని పీసీసీ డెలిగేట్ తంగెళ్ల పల్లి రవికుమార్ అన్నారు. శనివారం రాఖి సందర్బంగా, 27వ వార్డు మాజీ కౌన్సిలర్ నాజిమా సలవొద్దీన్ నా సోదరి,నా మణికట్టుకు రాఖీ కట్టి,తన ప్రేమను రక్షణను కోరుకుందని అన్నారు. అందుకు ప్రతిగా నా కర్తవ్యం గా తన సోదరిని జీవితాంతం రక్షిస్తానని వాగ్దానం చేస్తున్నానని తెలిపారు. ఈ పండుగ కేవలం ఒక తాడు కట్టడం మాత్రమే కాదని, మా మధ్య ఉన్న బంధానికి ఒక దృఢమైన చిహ్నామని అన్నారు. ఎల్లప్పుడు నా సోదరి నాజిమా కి ఒక అన్నగా తన కష్ట సుఖాల్లో తోడుంటానని ప్రతిజ్ఞ చేసారు. ఈ పండుగ వేడుకల్లో 35వ వార్డు కౌన్సిలర్ తంగేళ్లపల్లి శ్రీవాణి నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలను తోబుట్టువులుగా భావించాలి

## చెట్లకు రాఖీలు కట్టిన మున్సిపల్ కమిషనర్ రమాదేవి



**కోదాడ టౌన్ ,ఆగస్టు 9 (ప్రజా జ్యోతి):**

మొక్కలను తోబుట్టువులుగా భావించి ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని సంరక్షించుకోవాలని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా శనివారం విజయీభవ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ పార్క్ ఆవరణలో వృక్ష బంధన్ కార్యక్రమంలో భాగంగా మొక్కలకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిలోని చరాచర జీవులు సుభిక్షంగా ఉండాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. విజయీ భవ ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు చారుగాండ్ల ప్రవీణ రాజశేఖర్, ఓరుగంటి ప్రభాకర్, వెంపటి వెంకటరమణ, పత్తి నరేందర్, వెంపటి ప్రసాద్, గుడుగుంట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**వలిగొండ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి)**

వలిగొండ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు 65 వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశానుసారం, వలిగొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బత్తిని నగేష్,నారి శ్రీకాంత్, మాజీ ఎంపీపీ నూతి రమేష్, మండల అధ్యక్షులు సత్తి రెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, బత్తిని లింగయ్య, సహాదేవ్, పల్సంసతీష్, పబ్బు ఉపేందర్ బోస్, వంగాల అశోక్, యాదగిరి, పల్సం బాలరాజు, ఉద్దగిరిభాస్కర్, కాసుల వెంకన్న, మల్లేష్,వెంకటేష్, బాలస్వామి,పరందములు, శంకర్, శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దు

**కోదాడ టౌన్, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి):**



వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడం కోసం కళాశాలపై నిరాధార ఆరోపణలు చేస్తూ కళాశాలలో చదివే విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఒకటి రెండు సంవత్సరాలుగా స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై కొద్దిమంది అవినీతి ఆరోపణలను తరచుగా చేస్తున్నారు, కానీ దానిని రుజువు చేయుటకు అవకాశాలు వచ్చినా వాటిని వినియోగించుకోకుండా మరలా మరలా ఆరోపణలు చేయడం వలన కోదాడ పరిసర ప్రాంతాలలోని బాలికల విద్యా వికాసానికి, అభివృద్ధికి అవరోధంగా ఈ ఆరోపణలు నిలుస్తాయని భావిస్తున్నాము. ఎవరినైతే ఈ అవకతవకలకు ,అవినీతికి బాధ్యులుగా భావిస్తున్నారో వారు నిజ నిర్ధారణకు రమ్మని పిలిచినప్పుడు ఆ అవకాశాన్ని ఫిర్యాది దార్లు ఎందుకు వినియోగించుకోవడం లేదు అనేది ప్రశ్నార్థకం. నిజంగా అవినీతికి, అవకతవకలకు పాల్పడడం, నిబంధనలు పాటించకపోవడం మాత్రమే ఆరోపణలకు కారణాలు అయితే చట్ట ప్రకారం, చట్ట పరిధిలో పరిష్కారాన్ని కనుగొనాలి .

# పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జంధ్యాల పూర్ణిమ వేడుకలు

### ఘనంగా జంధ్యాల పూర్ణిమ వేడుకలు

**కోదాడ టౌన్ ,ఆగస్టు 9 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం జంధ్యాల పూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు గోలి నాగరాజు నివాసంలో పద్మశాలీయుల కుల దైవం మార్కండేయ మహా మునికి భావన ఋషి, బద్రావతి స్వాములకు పండితులు విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞోపవీత కార్యక్రమాన్ని కనుల పండువగ నిర్వహించారు. ఏడాదికి ఒకసారి వచ్చే శ్రావణ పూర్ణిమ కు ఎంతో విశిష్టత కలిగి ఉందని ఎంతో పవిత్రంగా భావించే ఈ రోజున పాత జంధ్యాలను తొలగించి నూలుతో తయారుచేసిన కొత్త జంధ్యాలను ధరించడం మూలాన స్వామి వారి ఆశీస్సులు కలుగుతాయని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన జంధ్యాలను ధరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం



పట్టణ అధ్యక్షుడు గోలి నాగరాజు, ప్రధాన కార్యదర్శి పిండిప్రోలు శ్రీనివాస్,కోశాధికారి చిట్టిపోలు గిరిప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి గోపాల్, నియోజకవర్గ అధ్యక్షులు కొంగర నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షుడు నక్క చంద్రం, పొన్నగంటి రామకృష్ణ, యతిరాజం, మట్టయ్య, గొర్రె రాజేష్, రాఘవయ్య, నరసింహారావు, సైదులు, శీను, సీతయ్య, రామచంద్రయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో తీజ్ పండుగ

**కోదాడ రూరల్, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి):**

కోదాడ మండల పరిధిలోని మంగళ్ తండా గ్రామంలో భక్తిశ్రద్ధలతో తీజ్ పండుగను శనివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వీరు గ్రామస్తులతో కలిసి గ్రామంలోని ఆయా కూటలలో ఏర్పాటుచేసిన తీజ్ పండుగ ఉత్సవాల్లో గ్రామస్తులతో కలిసి పాల్గొని మాట్లాడారు. భక్తి శ్రద్ధలతో గ్రామంలోని మహిళలు గత తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. గిరిజనలు సాంప్రదాయం ప్రకారం నిర్వహించే పండుగ అని తెలిపారు. మొలకలను తీసుకొని ఇంటి వద్దకు తీసుకువెళ్లి దేవత విగ్రహాల వద్ద ఉంచడం వలన వ్యవసాయం ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. దీంతో ఆయ కోడళ్ళలో మొలకలను ఏర్పాటు చేసుకొని మహిళలు నృత్యాలు చేయడం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో సిగు, పంతుల్య, వాస్తు, శ్రీను, నాగ్య, రూప్ల, దూర్మా, వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





# 'అన్న'గా... మీ సంక్షేమానికి అండగా ఉంటా...!

**- ఎమ్మెల్సీ శంకర్ నాయక్**

**దామరచర్ల గురుకులం రాఖీ వేడుకల్లో సందడి**

దామరచర్ల, ఆగస్టు 09,(ప్రజాజ్యోతి): మీ ఇంటి పెద్దన్నగా... మీ సంక్షేమం కోసం కృషి చేసే శంకరన్న గా... సమస్యలు పరిష్కరించే ఎమ్మెల్సీగా నిత్యం మీకు అందుబాటులో ఉంటానంటూ గిరిజన గురుకుల బాలికలకు హామీ ఇచ్చారు



ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్. రాఖి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం దామరచర్ల మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులకు రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు శంకర్ నాయక్ కు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల తాండాల నుండి గురుకులంలో సీటు సంపాదించి ప్రభుత్వం అందించే



సౌకర్యాల ను వినియోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలో సమస్యలపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు గురుకులంలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. సమస్యలు ఏమి వున్నా ఒక్క ఫోన్ చేస్తే చాలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్,సిబ్బంది శంకర్ నాయక్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బంటు కిరణ్,ధీరావత్ రవితేజ, ఓర్సు వెంకటేశ్వర్లు, డాక్టర్ సదానందం, వసంత్ కుమార్, ఎస్.కె ఘని, నాగు నాయక్, శ్యాంసుందర్ రెడ్డి, ఎస్ డి ఖాదర్,జీడయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ - ఎమ్మెల్సీ శంకర్ నాయక్

### లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**మిర్యాలగూడ,ఆగస్టు 09,(ప్రజాజ్యోతి):**

ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉంటుందని ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ అన్నారు. ప్రజా పాలనలో భాగంగా శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా తొమ్మిది మంది లబ్ధిదారులకు మంజూరైన ఏడు లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ప్రభుత్వాలకు భిన్నంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలను ఓర్చుకోలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వాటిని తిప్పి కొట్టాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు




కాకునూరి బసవయ్య గౌడ్, మాలి కాంతారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, సీనియర్ నాయకులు మహబూబ్ అలీ,బక్కా రెడ్డి, చలపతిరావు, కోటేశ్వరరావు శ్రీనివాస్, లక్ష్మణ్ గౌడ్, నెహ్రూ నాయక్,నాగరాజు,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా కై దరఖాస్తు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి మునికృష్ణయ్య

**నిడమనూరు,ఆగస్టు 09(ప్రజా జ్యోతి)**

:రైతు బీమాకై మండల పరిధిలోని ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని నిడమనూరు వ్యవసాయ విస్తరణ అధికారి మునికృష్ణ శనివారం పేర్కొన్నారు . జూలై 05 నాటికి కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు 2025 పాలసీ సంవత్సరానికి రైతు బీమా కోసం ఆగస్టు13వరకు మండల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని 14ఆగస్టు1966 నుంచి 14ఆగస్టు2007 మధ్య జన్మించిన రైతులకు రైతు భీమా కింద నమోదుకు అర్హులని తెలిపారు.పుట్టిన తేదీ ఆధార్ ప్రకారం మాత్రమే పరిగణించబడుతుందన్నారు. రైతులు రైతు ఎన్రోల్మెంట్ ఫారం ,పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలు, రైతు , అతను లేదా ఆమె నామిని ఆధార్ కార్డుల జిరాక్స్ కాపీలు,తీసుకొని అధికారులకు స్వయంగా సంప్రదించి ఇవ్వాలని ఏవో మునికృష్ణ తెలిపారు.

# బీహార్ లో ఓట్ల తొలగింపు

### రాహుల్ పోరాటానికి ప్రజాస్వామ్యవాదులు మద్దతివ్వాలి

### - డిసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ,ఆగస్టు09,( ప్రజాజ్యోతి ):-**

కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి) బీహార్ రాష్ట్రంలో ఓట్ల తొలగింపు నిర్ణయాన్ని వ్యతిరేకించాలని ఎఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ఆందోళనకు ప్రజాస్వామ్య వాదులు మద్దతు ఇవ్వాలని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ కోరారు. శనివారం ఆయన నివాసం లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దొడ్డిదారిన ఎన్నికల్లో గెలవాలి,రాష్ట్ర ప్రభుత్వాలను పడగొట్టాలనే ఆలోచన తప్ప బిజెపి ప్రజా సంక్షేమం కోసం పని చేయదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని అడ్డదారిన ఓట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టారని విమర్శించారు. ఎన్డీఏ కూటమికి ఓట్లు వేయని ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల ఓట్లను జాబితాల నుండి తొలగించి అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపించారు. బీహార్ రాష్ట్రంలో 65 లక్షల ఓట్లను తొలగించడం సరైనది కాదన్నారు.



పౌరసత్వం పేరిట ఓట్లను తొలగించుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. మళ్లీ అధికారం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక అడ్డదారులు తొక్కుతుందని ప్రజలందరూ గ్రహించి కేంద్ర ప్రభుత్వం,ఎన్నికల సంఘం చర్యలను వ్యతిరేకించాలని కోరారు. ప్రజాస్వామ్యవాదులు ఇలాంటి చర్యలను ఉద్యమాల ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బిసి ప్రధానిగా రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించెందుకు ఆమోదం తెలపకపోవడం విచారకరమన్నారు. రిజర్వేషన్ విషయంలో బిఆర్ఎస్, బిజెపిలు జిమ్మిక్కులు మానుకోవాలని, రిజర్వేషన్ లకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్, మాలి కాంతరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పల సైదులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహబూబ్‌అలీ, బక్కరెడ్డి, చలపతిరావు, కోటేశ్వరరావు శ్రీనివాస్, లక్ష్మణ్ గౌడ్, జవహర్, నెహ్రూ, నాగరాజ్, హరీష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పండుగలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**అనంతగిరి ఆగష్టు 09(ప్రజాజ్యోతి) :**



మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం నిర్వహించే బోనాల ఉత్సవాల సందర్భంగా ఓ ప్రకటన ద్వారా మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు.కుటుంబసభ్యులతో కలిసి సంతోషకర వాతావరణంలో వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు.వర్షాల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలన్నారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.ప్రజలందరికీ అమ్మవారి ఆశీర్వాదాలు అందాలని ఆయన ఆకాంక్షించారు.అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో పురోగతి సాధించే దిశగా అడుగులు వేస్తుందని అన్నారు.బోనాల ఉత్సవాల్లో ప్రజలంతా శాంతి భద్రతలకు లోబడి ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత అధికారులు భద్రత చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బోనాల ఉత్సవాల్లో ప్రజలతో మమేకమై ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు.

# 600 కిలోల నల్లబెల్లం పట్టివేత

**చింతపల్లి ఆగస్టు 09(ప్రజాజ్యోతి)**

అక్రమంగా నల్లబెల్లం సరఫరా చేస్తున్న ఓ వ్యక్తిని చింతపల్లి పోలీసులు పట్టుకున్నారు.ఎస్సై రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం సిబ్బందితో కలిసి సమ్మదగిన సమాచారం మెరకు ఉదయం 5 గంటల సమయంలో పోలేపల్లి రాంనగర్ హైవేపై వాహనాలు తనిఖీలు చేస్తుండగా ట్రాలీ ఆటోలో 600 క్వింటాల నల్లబెల్లాని గుర్తించమన్నారు.దీంతో కొండమల్లేపల్లి మండలం పెల్లిపాకల గ్రామనికి చెందిన రామావత్ శివకుమార్ ని అదుపులోకి తీసుకొని ఆటోలో ఉన్న 600 క్వింటాల నల్లబెల్లాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మూర్తి తెలిసిపారు.



# ఘనంగా సామూహిక గాయత్రీ ధారణ

**భూదాన్ పోచంపల్లి,ఆగస్టు 09 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలో శనివారం రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గాయత్రి హెూమాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కడవేరు వెంకటేష్ ఆధ్వర్యంలో గాయత్రి హెూమ కార్యక్రమాన్ని నిర్వహించి సమూహిక గాయత్రి దారుణ



కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, భోగ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి,సీత కృష్ణ, కోశాధికారి వింజమూరు యాదగిరి, దోర్నాల కరుణాకర్, ధర్మకర్తల మండలి ముసునూరి యాదగిరి, మిర్యాల వెంకటేష్, పెండెం పాండు, రవ్వ లక్ష్మయ్య కేమవిష్ణుమూర్తి పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి

**వేములపల్లి ఆగస్టు 9 ప్రజా జ్యోతి :-**

రాఖీ పౌర్ణమిని మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. అక్క చెల్లెలు తమ తమ ఊర్లలకు చేరుకొని అన్నదమ్ములకు రాఖీలు కడుతూ స్వీట్లు తినిపించు కుంటూ ఆప్యాయంగా శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్షాబంధన్ అనేది అక్క చెల్లెలు అన్నదమ్ముల అనుబంధానికి , ఒకరికొకరు రక్షణగా ప్రతీకా అని అన్నారు. చెల్లెలు అన్నల దగ్గర తమ్ముళ్లు అక్కల దగ్గర ఆశీర్వచనాలు పొందినారు.



## గురుకుల పాఠశాల విద్యార్థులతో రాఖీ వేడుకలు

**నార్కట్ పల్లి,ఆగస్టు 09( ప్రజా జ్యోతి):**



విద్యార్థులుసోదరభావంతో మెలగాలని ఎస్ఐ. క్రాంతి కుమార్ అన్నారు. సోదర, సోదరీ బంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ వృక్షాబంధన్ ను చిన్న నారాయణ పురం బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు , సిబ్బందితో కలిసి రాఖీ పండుగ జరుపుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఎస్ఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనురాగానికి రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు చిన్నతనం నుంచి విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి సమాజం పై అవగాహన కలిగి ఉండాలని మంచి , చెడులు తెలుసుకుని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ యాదగిరి, ఉపాధ్యాయులు క్రిష్ణ వేణి,చెర్కుపల్లి మమతా,లలిత,నిర్మల మేరీ, విద్యార్థులు సిరి,ఉషారాణి,హార్షిత,హేమలత,నందిని,శ్రీజ పాల్గొన్నారు.


# మాస్ స్టెప్పులతో అదరగొట్టిన...ఎమ్మెల్యే బి ఎల్ ఆర్....!

## వైరల్ గా మారిన ఎమ్మెల్యే డాన్స్ వీడియో

**మిర్యాలగూడ, ఆగస్టు 09,(ప్రజాజ్యోతి):**

కుమారుడి పెళ్ళి సందర్భంగా జరిగిన హల్దీ వేడుకల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ ఆర్ )డాన్స్ తో ఆదరగోట్టాడు. భార్య, కుమారులతో కలిసి బుల్లెట్టు బండెక్కి వచ్చేస్తావా పాటకు వేసిన స్టెప్పుల వీడియో ఆయన అభిమానులు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్ గా మారింది. బి ఎల్ ఆర్ మాస్ లీడర్ అంటూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారు.





# రైతులు "రైతు బీమా" దరఖాస్తు చేసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి శైలజ**

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 09 (ప్రజాజ్యోతి)**



నూతన రైతులు 05.06.2025 నాటికి కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు 2025 పాలసీ సంవత్సరానికి రైతు బీమా దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 13.08.2025 రైతు భీమా నమోదుకు చివరి గడువన్నారు. 14.08.1966 నుండి 14.08.2007 మధ్య జన్మించిన రైతులు రైతు భీమా కింద నమోదుకు అర్హులు. దరఖాస్తుదారుడు రైతు ఎన్రోల్మెంట్ ఫారం, పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలు, రైతు మరియు అతడు/ఆమె నామిని ఆధార్ కార్డుల జిరాక్స్ కాపీలు, నామిని బ్యాంకు ఖాతా పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులకు స్వయంగా సంప్రదించి ఇవ్వాలన్నారు. ఇప్పటికే రైతు బీమాకు నమోదు చేసుకున్న రైతులు తమ నమోదు రెన్యువల్ గురించి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులతో కన్ఫామ్ చేసుకోవలన్నారు. ఏవైనా సవరణలు ఉంటే 12.08.2025 లోపు సవరణకు సంబంధించి మద్దతు ఇచ్చే పత్రాలతో వ్యవసాయ అధికారులనున్సంప్రదించి సవరణ చేసుకోవా లన్నారు. రైతు భీమా నమోదు కొరకు రైతు యొక్క వయస్సు 18 సంవత్సరాల కంటే ఎక్కువ మరియు 59 సంవత్సరాల కంటే తక్కువ ఉన్న రైతులు మాత్రమే అర్హులని తెలిపారు.

# బస్సును కొనసాగించాలని సిపిఎం సంతకాల సేకరణ

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 09 (ప్రజాజ్యోతి)**

మండల పరిధిలోని వంకమామిడి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దిలీసుఖ్ నగర్ నుండి భూదాన్ పోచంపల్లి మీదుగా వలిగొండ వరకు బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బస్సు పునరుద్ధరణ చేయాలని వంకమామిడి గ్రామంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు నాయకులు సిపిఎం నాయకులు వాకిటి పద్మా రెడ్డి రాములు ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో ఘనంగా రాఖీ పౌర్ణమి

**పాలక వీడు, ఆగస్టు 9(ప్రజా జ్యోతి):**

పాలక వీడు మండల కేంద్రంలో ఉన్నటువంటి కస్తూర్బా పాఠశాలలో గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు మధు నాయక్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ నాయక్ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు వారు మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సోదరీ సోదర భావాన్ని ప్రతికగా నిలుస్తుంది అన్నారు ప్రతి ఒక్క విద్యార్థినిలు స్నేహ భావంతో పెరగాలని ఉన్నత చదువులను అభ్యసించాలని అదేవిధంగా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని కోరినారు కాంగ్రెస్ ప్రభుత్వంలో మెస్ చార్జీల పెంచిన



ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేనని నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నామని విద్యార్థినిలు మంచిగా చదివి మంచి స్థాయికి వెళ్లాలని కోరినారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ సుజాత మాలోత్ సందీప్ నాయక్ వెంకటేశ్వర్లు నాయక్ ప్రసాద్ నాయక్ ప్రసాద్ నాయక్ విక్రం నాగరాజు పాఠశాల సిబ్బంది విద్యార్థినిల పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు

## - శనివారం అశోక్ గురుస్వామి నిర్మాణం చేసిన రేణుక ఎల్లమ్మ, కాళీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

**నార్కట్ పల్లి, ఆగస్టు 9 ( ప్రజా జ్యోతి):**

రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం గురుజా అశోక్ గురు స్వామి నూతనంగా నిర్మాణ చేసిన రేణుక ఎల్లమ్మ, కాళీమాత ఆలయాల ఆలయాల వద్ద బ్రహ్మశ్రీ ఉత్తరకొలి నరసింహాచార్యులు మణికంఠచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ పుణ్యా వచనం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి పంచామృత అభిషేకం నూతన



పట్టు వస్త్రాలు అష్టోత్తర శతనామావళి పూజ కుంకుమార్చన ఘనంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు పట్టు చీరలు పసుపు అందజేశారు.

# టీజేఏ పాలకీడు, నేరేడుచర్ల మండలాల అధ్యక్షులు గా షేక్ నాగుల్ మీరా, పాశం లుకాస్ నియామకం

## నియామక పత్రాలు అందజేసిన సూర్యాపేట జిల్లా టీజేఏ అధ్యక్షుడు షేక్ సైదా, జిల్లా కమిటీ

**పాలక వీడు, ఆగస్టు 9(ప్రజా జ్యోతి):**

తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టి.జే.ఏ)రాష్ట్ర కమిటీ ఆమోదం మేరకు సూర్యాపేట జిల్లా కమిటీ తీర్మాణం మేరకు టి.జే.ఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా శనివారం పాలకీడు మండల అధ్యక్షుడిగా షేక్ నాగుల్ మీరా, నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా పాశం లూకాస్ లను నియమిస్తూ టీజేఏ జిల్లా కమిటీ ప్రెస్ క్లబ్ నందు నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ పాలకీడు, నేరేడుచర్ల మండలాలలో టీజేఏ జర్నలిస్ట్ యూనియన్ ను బలోపేతం కోసం త్వరితగతిన మండల కమిటీలను పూర్తి చేయాలని ఆదేశించారు యూనియన్ కి సహకరిస్తూ యూనియన్ సమావేశాలకు హాజరవుతూ జర్నలిస్టుల హక్కుల సాధన సంక్షేమం కోసం పనిచేయాలన్నారు. అనంతరం టి.జే.ఏ పాలకీడు మండల అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా, నేరేడుచర్ల మండల అధ్యక్షుడు పాశం లూకాస్ లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో టీజేఏ పాలకీడు, నేరేడుచర్ల మండల అధ్యక్షులుగా నియమించిన సూర్యాపేట జిల్లా కమిటీకి, అధ్యక్షుడు షేక్ సైదా కు, టీజేఏ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ కు టీజేఏ అధ్యక్షులు కదిరి వెంకటరమణ రావు కు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్, టీ జే ఏ స్టేట్ జనరల్ సెక్రటరీ యం ఆర్ ఘోరీ ల కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ కోశాధికారి కొత్తపల్లి మధుసూదన్, సూర్యాపేట జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొల్లోజు నాగేంద్ర చారి, బయ్యారపు రవీంద్ర, మేళ్లచెరువు మండల అధ్యక్షుడు మహేష్ పాల్గొన్నారు.

